విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 08, ఆగస్టు 2023

9న విజయవాడలో మహా కార్మిక గర్జన

విశాలాంధ్ర - నంద్యాల : దేశంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై ఆగస్టు 9న విజయవాడలో జరిగే కార్మిక గర్జన మోడీ పథనానికి నాంది అని క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈ దేశం నుండి నరేంద్ర మోడీని తరిమి కొట్టాలని పిలుపునిస్తూ జరిగే కార్యక్రమంలో వేలాదిమంది కార్మికులు తరలిరావాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు పిలుపు నిచ్చారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం స్థానిక సాయిబాబా నగర్ ఏఐటియుసి కార్యాలయం నుండి గాంధీచౌక్ వరకు పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు హాజరై మాట్లాడుతూ క్విట్ మోడీ సేవ్ ఇండియా అనే నినాదంతో ఈ దేశ ప్రజల రక్షణకు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచిపెట్టే విధానానికి వ్యతిరేకంగా మరో స్వాతంత్ర పోరాటానికి సూచికగా క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో విజయవాడలో పెద్ద ఎత్తున కార్మిక గర్జన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తూ రెగ్యులర్ కాక అనేక అవస్థలు పడుతూ వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. దేశంలో ప్రధాన వనరులైన రైల్వే, ఎయిర్పోర్ట్, ఎల్ఐసి, బ్యాంకు అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలను నష్టాల పేరుతో ఆదాని, అంబానీలకు కట్టబెట్టడం దేశ ఆర్థిక సంపదను దోచిపెట్టడమేనని విమర్శించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి నగర నాయకులు రవికుమార్, ప్రతాప్, మున్సిపల్ యూనియన్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మణిపూర్ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు,

సంఘటనలకు, వ్యతిరేకంగా శాంతి ర్యాలీ

విశాలాంధ్ర - బనగానపల్లి : నంద్యాల జిల్లా బనగానపల్లి పట్టణంలో ప్రజాసంఘాలు, క్రిస్టియన్స్,సేవకులు ఆధ్వర్యంలో మణిపూర్ రాష్ట్రంలో జరిగిన అన్యాయాలపై అవుకుమెట్ట నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు అనేక వందల మంది తో శాంతి ర్యాలీని నిర్వహించడం జరిగింది. ర్యాలీ అనంతరం తాసిల్దార్ వెంకటేశ్వర్లు కి వినతి పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం శాంతి భద్రత కాపాడడం పూర్తిగా విఫలమైందని మణిపూర్లో శాంతిని నెలకొల్పి మహిళల ఆస్తి ప్రాణ రక్షణకు తక్షణమే చర్యలు చేపట్టాలని లేదంటే 2024 సంవత్సరంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేదం సుబ్బరాయుడు, గిరిజన సమాఖ్య అధ్యక్షుడు కాలింగిరి రాముడు, నంద్యాల జిల్లా ప్రజానాట్య మండలి ప్రధాన కార్యదర్శి శివయ్య, ఖాదర్ భాషా,ఎమ్మార్పీఎస్ నాయకుడు పెద్ద ముని, మాలమహానాడు అధ్యక్షుడు దాస్, వడ్డే సంఘము నాయకుడు శిల్పి సుబ్బరాయుడు, సేవకుడు అబ్రాహాము, బాలాజీ, వేంకటాద్రి, స్టీఫెన్, యోహాను, శిఖమని, మద్దయ్య, శేషయ్య బాలాజీ విజయభాస్కర్, చిన్నరాయుడు, జేమ్స్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న మహబూబ్ బాషా నంద్యాలలో సొంత క్లినిక్ పెట్టు కొని, డాక్టర్ వరప్రసాద్ ఏమో కర్నూల్ నుంచి అప్ అండ్ డౌన్ చేస్తూ హెడ్ క్వార్టర్లో లేకుండా ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ అధికారులు ఎందుకు స్పందించలేదని ఏఐవైఎఫ్ నేతలు ప్రశ్నించారు. కిందిస్థాయి ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఎస్. మహబూబ్ బాషా, డాక్టర్ వరప్రసాద్లపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమవుతామని వైద్య శాఖ అధికారులను నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడు, అధ్యక్షుడు జిల్లా రనాత్ యాదవ్ లు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఎస్ మహబూబ్ బాషా, అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న వరప్రసాద్ ఇద్దరు కూడా ఆపరేషన్ థియేటర్లలో డ్యూటీలు వేయించడంలో పెత్తనం చెలాయిస్తూ తమకు ఆపరేషన్ కోసం వచ్చిన పేషంట్ల నుండి డబ్బు ఎవరైతే వసూలు చేసి ఇస్తారో వారికి డ్యూటీలు వేస్తూ, డబ్బు వసూలు చేసి ఇవ్వని వారిని బయట డ్యూటీలు వేస్తూ కింది సాయి ఉద్యోగులను,మహిళా ఉద్యోగులను వేధింపులకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. మహబూబ్ బాషా, అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న వరప్రసాద్ లను సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నంద్యాల పట్టణ కార్యదర్శి విష్ణు నాయకులు రవి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశానికి తరలిరండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని శ్రీ సాయి సదన్ నందు ఈనెల 10వ తేదీన నిర్వహించే నంద్యాల జిల్లా పత్ర కులస్తుల ఆత్మీయ సమావేశానికి తరలి రావాలని నాయకులు పుల్లయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పత్రా కులాన్ని బీసీ జాబితాలో చేర్చిన తర్వాత ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2021 సం లో నంద్యాలనందు బహిరంగ సమావేశం నిర్వహించామనితెలిపారు. ఆ తర్వాత ఎలాంటి సమావేశాలు నిర్వహించలేదని పత్ర కులస్తుల పెద్దలు ఈనెల 10న సమావేశం నిర్వహించాలని తీర్మానించారని తెలిపారు. సమావేశంలో నంద్యాల జిల్లా పత్రకుల సంఘం ఎన్నుకుంటున్నామని, పత్ర కులస్తులందరూ తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా గ్రామా పంచాయితీలలో వివిధ కారణాలతో ఖాళీ ఏర్పడ్డ స్థానాల ఎన్నికకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినట్లు ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి సోమవారం తెలిపారు. కనకాద్రి పల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికతో పాటు బెలుం గ్రామపంచాయతీ4వ వార్డు, అంకిరెడ్డిపల్లి పంచాయతీ 1వ వార్డు సభ్యుల ఎన్నిక జరగనున్నది. ఈనెల 8నుండి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న పరిశీలన,12న తిరస్కరణ నామినేషన్ల పై ఆర్డీవోకు అప్పీల్,13న అప్పీల్ పరిష్కారం,14న నామినేషన్ల ఉపసంహారణ సాయంత్రం 3గంలోపు, 14న పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ సాయంత్రం 3 గంటల తర్వాత,19న అవసరమున్న చోట పోలింగ్ ఉదయం 7గం నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం 2గం నుండి ఓట్ల లెక్కింపు, ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితం ప్రకటిస్తామని ఎంపీడీవో తెలిపారు.

ప్రజాఉద్యమాలకు గద్దర్ మృతి తీరని లోటు

విశాలాంధ్ర - నంద్యాల : ప్రజా గాయకుడు, జననాట్యమండలి వ్యవస్థాపకులు కామ్రేడ్ గద్దర్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనా యుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గసభ్యులు కే.రాధాకృష్ణ, పట్టణ కార్యదర్శి ప్రసాద్, పట్టణ సహాయ కార్యదర్శి. సోమన్న, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుబ్బరాయుడు, ఏఐటీ యూసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి.శ్రీనివాసులు, సిపిఐ నాయకులు రమేష్, హబీబ్ బేగ్, హుస్సేన్సా,డప్పు ఖలీల్, కరిముల్లా,ఆనంద్, సుబ్బరాయుడు,కలాం, మదిలేటి తదితరులు పాల్గొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాడిత, పీడిత ప్రజల కోసం, భూమి కోసం భుక్తి కోసం జరిగిన అనేక పోరాటాల్లో గద్దర్ ప్రముఖ పాత్ర పోషించారన్నారు.పీడిత అణగారిన వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ప్రజా కళాకారుడు గద్దర్ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన మృతి తీరని లోటని సిపిఐ జిల్లా సమితి తరపున ప్రగాఢ సంతాపం,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతినితెలియజేస్తున్నట్లు తెలియజేశారు.

గద్దర్ మృతికి సీపీఐ సంతాపం

విశాలాంధ్ర-డోన్ : ప్రజా విప్లవ గాయకుడు గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి పులిశేఖర్,పట్టణ కార్యదర్శి బి. నారాయణ, ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా అధ్యక్షులు వాసులు మాట్లాడుతూ ప్రజా గాయకుడు జననాట్య మండలి వ్యవస్థాపకులలో ఒకరని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాడిత పీడిత ప్రజల కోసం భూమి కోసం భుక్తి కోసం జరిగిన అనేక పోరాటాలలో గద్దర్ ప్రముఖ పాత్ర పోషించారన్నారు.ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగం చేసిన ప్రజా కళాకారుడు గద్దర్ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. కమ్యూనిస్టుఉద్యమానికిఆయనమృతి తీరని లోటన్నారు.

బనగానపల్లి : ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, మరియు బనగానపల్లె సీపీఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గద్దర్ మృతి

కి సంతాపం తెలియజేశారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ప్రజాయుద్ధనౌక ప్రజా గాయకుడు విప్లవ కెరటం గద్దర్ అన్న చిత్రపటానికి బనగానపల్లె సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్య మండలి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు కాలింగిరి రాముడు, శివ నాగయ్య, పెద్ద మునయ్య, పెద్దయ్య జమ్మయ్య ఎర్రన్న, మద్దిలేటి,ఏఐటి యుసి నాయకులు కుళాయిస్వామి, సుబ్బయ్య, గంగన్న ,సుబ్రహ్మణ్యం,నాగరాజు,శ్రీనివాసులు,రామకృష్ణ,పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - ప్యాపిలి : ప్యాపిలి పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు శివకేశవులు తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. మండల నాయకులు శివ కేశవులు మాట్లా డుతూ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, తాగడానికి సరైన నీటి సౌకర్యం లేక, మరుగుదొడ్లకు వాడుకునే నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. మధ్యాహ్నం భోజన పథకంలో అన్నం, గుడ్డు సరిగా ఉడకడం లేదనీ, అంతేకాకుండా నాణ్యత లేని భోజనం పెడుతున్నారని అది తిన్న విద్యార్థులు కడుపునొప్పి తో బాధపడుతూ ఎవరూ కూడా తినడం లేదని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, తక్షణమే దీనికి సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. పాఠశాలలోకి పందులు వస్తూ విద్యార్థులు క్లాస్ రూములలోకి వస్తున్నాయని వాటి వల్ల విద్యార్థులు వ్యాధులకు గురవుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో ఫిల్టర్ క్యూరింగ్ మిషన్ రెండు సంవత్సరాల నుంచి పనిచేయడం లేదు దీనిపై ఎన్నిసార్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి విన్నవించిన ఏ ఉపయోగం లేకుండా ఉంది కావున మీరైనా స్పందించి విద్యార్థుల గోడునుఆలకించాలని ఆయన అన్నా రు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. శివప్రసాద్, మనోహర్, బంగారప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లపై పనిబారం తగ్గించాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఏఐటీయూసీ అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా జిల్లాలో పనిచేస్తున్న ఆశ వర్కర్లపై పనిబారం తగ్గించాలని నంద్యాల కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా ఆశ వర్కర్ల యూనియన్ గౌరవాధ్యక్షుడు డి. శివబాలకృష్ణ, నంద్యాల జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రమేష్ బాబు, అబ్బాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో శివబాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఆశ వర్కర్స్ పై పని భారం తగ్గించాలని, ఆశ వర్కర్లకు టు జి మొబైల్ ఇచ్చి పని చేయని సెల్లులలో పని చేయాలని, 14రకాల యాప్లతో పనిచేయాలని, సచివాల యాలలో ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండాలని, రిజిస్టర్లో ప్రతిరోజు సంతకాలు చేయాలని, మొబైల్ రీఛార్జిలు వాళ్ళ సొంత ఖర్చులతో వేయించుకుని పని చేయించాలని పనిచేయని యెడల అధికారులు ఒత్తిడి గురిచేసి వారిని తొలగిస్తామని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. ఆశ వర్కర్లకు సంబంధం లేని పనులు చేపిస్తూ వారిని పని ఒత్తిడి గురిచేయడం జరుగుతుందని, ఇలాంటివి పునరావతం కాకుండా చూడాలని నంద్యాల జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్వర్, ఆశ వర్కర్లు అందరూ పాల్గొనడం జరిగింది.

మురికి కాలువ సమస్యపై తహాశీల్దార్ విచారణ

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో నెలకొన్న మురికి కాలువ సమస్యపై బాధిత రైతుల తో తహాశీల్దార్ రవికుమార్ సోమవారం విచారణ చేపట్టారు. స్థానిక బస్టాండ్ నుండి కుందూనది వరకు గ్రామంలోని ప్రధాన మురుగు కాలువ నీటితో గత పది సంవత్సరాల నుండి తమకు చెందిన 15ఎకరాల్లో పంట పొలాలు దెబ్బ తింటున్నాయని మురుగు నీరు మా పంట పొలాల్లోకి రాకుండా చూడాలని బాధిత రైతులు గత రెండు వారాల క్రితం నంద్యాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ నిర్వహించే స్పందన ఫిర్యాదు చేశారు.తహాశీల్దార్ కార్యాలయంలో బాధిత రైతులు గుండం శ్రీనివా సరెడ్డి, ఎగ్గోని వెంకటరెడ్డి, కమతం తులశన్న, పలువురు రైతులతో విచారణ చేపట్టారు. మంగళవారం క్షేత్రస్థాయిలో రైతుల పొలాలను పరిశీలిస్తామని తహాశీల్దార్ పేర్కొన్నారు.ఎంపీడీవో ఉమామహేశ్వర రావు, ఈవోపిఆర్డి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి జయరామిరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఫణీత్ కృష్ణ, పాల్గొన్నారు.

యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని బిసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కాలేజ్ చైర్మన్ సూది రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బిసిరెడ్డి కాలేజీలో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా చైర్మన్ జ్యోతిని వెలిగించి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్రో, టెక్ మహేంద్ర, హెటిరో, డిక్సన్, హెచ్డిఎఫ్సి, మెడ్ ప్లస్, ఎస్బిఐ కార్డ్, ఐసిఐసిఐ బ్యాంక్, సీమెన్స్ డి.సీ.బి బ్యాంకు మొదలగు 18కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఈ జాబ్ మేళా నందు దాదాపు 1100 మంది నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. దీంట్లో 1027 మంది నిరుద్యోగులు హాజరవడం జరిగింది అన్నారు. ఇందులో 432మంది వివిధ రకాల కంపెనీలో ఉద్యోగాలు సాధించారని అన్నారు. అదేవిధంగా అప్లై చేసు కున్నటువంటి విద్యార్థులు భయాన్ని వీడి తమ యొక్క నైపుణ్యాలను ప్రదర్శించి ఉద్యోగాలు పొందాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్లు శ్రీనివాస రెడ్డి రామచంద్రారెడ్డి, కరస్పాండెంట్ నాగ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూది రెడ్డి రమేష్ రెడ్డి, డైరెక్టర్లు సరళ దేవి, బసిరెడ్డి రమేష్ శ్రీకాంత్ ,స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అడ్వైజర్ శ్రీనాథ్, కళాశాల ప్రిన్సిపల్ జాన్ ఎలీషా బాబు, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసులు,వివిధ కంపెనీల హెచ్.ఆర్ లు కళాశాల కంప్యూటర్ ఫ్యాకల్టీ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులను అన్ని విధాల తీర్చిదిద్దుతా

విశాలాంధ్ర - డోన్ రూరల్ : విద్యార్థులను అన్ని విధాల తీర్చిదిద్దుతామని శ్రీ సుధ హై స్కూల్ కరస్పాండెంట్ వేణు గోపాల్ అన్నారు. షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్వర్యంలో ఆగస్టు 6న నంద్యాల, యస్.పి.జి గ్రౌండ్ లో, జరిగిన షూటింగ్ బాల్ యు-17 విభాగంలో శ్రీ సుధ హై స్కూల్ విద్యార్థి సంతోస్ కుమార్ రెడ్డి జిల్లా స్థాయిలో సత్తా చాటి రాష్ట్ర స్థాయి కి ఎంపికయ్యారని శ్రీ సుధ హై స్కూల్ కరస్పాండెంట్ వేణు గోపాల్ తెలిపారు.ఈ అభినందన కార్యక్రమంలో విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యా యులను అభినందించారు.శ్రీ సుధ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్స్ సుదర్శన్,రాజా సుధాకర్ గుప్త, సూర్య నారాయణ క్రీడాకారులను, వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, హరి, మనోహర్, జాన్లను అభినందిచారు. ప్రిన్సిపల్ సుజయ్ కుమార్ ,వైస్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ గౌడ్, కో ఆర్డి నేటర్ యల్జిబెత్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - అవుకు : రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉప్పలపాడు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నులిపురుగుల నిర్మూలన దినం, మిషన్ ఇంద్రధనస్సు గోడపత్రికను ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు.డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ఒకటి నుండి 19సంవత్సరాల పిల్లలు అందరికీ ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రలను ఇస్తున్నామని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఐటిఐ కళాశాల విద్యార్థులైన 8500 మందికి, బడి బయట ఉన్న పిల్లలకు ఈ నెల 10వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలకి సగం మాత్రమే, మూడు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు పూర్తి మాత్రను ఇస్తున్నట్లు తెలిపారు. ఇంచార్జ్ మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, విద్యాధికారి శ్రీధర్ రావు, ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ కరీముల్లా, ఈవో ఆర్ డి రామకృష్ణ వేణి, హెల్త్ సూపర్వైజర్లు మల్లేశ్వరి, కమల్ సాహెబ్, వేణుగోపాల్ రాజు, దానమ్మ, తెరిసమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కోట(పెద్ద)కందుకూరు సర్పంచ్ ఎన్నికకు నోటిఫికేషన్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండల పరిధిలోని పెద్ద కందుకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి, ఎస్.లింగందిన్నె తొమ్మిదవ వార్డ్ మెంబర్ కు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆళ్లగడ్డ మండల ఎంపీడీవో మహబూబ్ ఖాన్ తెలిపారు. సోమవారము ఆయన మాట్లాడుతూ పెద్ద కందుకూరులో సర్పంచ్ కొలిమి దాదాపీర్ రాజీనామా చేయటంతో ఉపసర్పంచి ఆర్ల నాగమ్మ ఇన్చార్జి సర్పంచ్ గా కొనసాగారన్నారు. అయితే ఈనెల ఎనిమిదో తేదీ పెద్ద కందుకూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలని వారు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ చివరి తేదీ పదో తారీకు వరకు ఉంటుందన్నారు. నామినేషన్లు వేసిన అభ్యర్థులు ఉపసంహరించుకునేందుకు 14వ తేదీ వరకు గడువు ఉందన్నారు. ఈనెల 19వ తేదీ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామన్నారు. అలాగే మండల పరిధిలోని ఎస్ .లింగందిన్నె గ్రామంలో తొమ్మిదవ వార్డ్ మెంబర్ చనిపోవడంతో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. వార్డ్ మెంబర్ గా పోటీ చేసే అభ్యర్థులకు నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుందన్నారు.

నాలుగేళ్ళయినా లైనింగ్ పనులు పూర్తి కాలేదు

విశాలాంధ్ర - వెలుగోడు : వైసీపీ పాలనలో ప్రాజెక్టు ల విధ్వంసం పట్ల, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చేపట్టిన ప్రాజెక్టుల సందర్శన , యుద్ధభేరి కార్యక్రమం పేరిట రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గ ములో ఉన్న ఏకైక నీటి ప్రాజెక్టు తెలుగు గంగ లో బాగమైన ఎన్టీఆర్ జలాశయమని టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. టీడీపీ హయాంలో ప్రారంభించి, నేడు పూర్తి కాకుండా ఉన్న వాటిని సెల్ఫీ ద్వారా ఛాలెంజ్ చేశారు. వెలుగోడు గ్రామ శివారు ప్రాంతంలో గాలేరు వాగుపై అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిని, లైనింగ్ లేని మద్రాస్ కాల్వను సెల్ఫీ చాలెంజ్ చేశారు. ఆయన మాట్లాడుతూ జగన్ తండ్రి రాజశేఖర రెడ్డి హయాంలో పోతిరెడ్డిపాడు నుంచి కాల్వ వెడల్పు చేశారు. తప్పితే నీటి హక్కులు సాధించ లేక పోయారు. రాయలసీమ కు నీటిని అందించిన ఘనత టిడిపి కే దక్కిందన్నారు. వెలుగోడు రిజర్వాయర్ నుంచి మద్రాస్ కాల్వ కెపాసిటీ 5 వేల క్యూసెక్కులు ఉంటే, 3వేల క్యూసెక్కుల కు మించి పోవడం లేదు. దింతో కాల్వల పరిస్థితి ని వివరించి టిడిపి ప్రభుత్వం లో లైనింగ్ పనులకు 300 కోట్లు కేటాయించాము. దాన్ని జగన్ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరిట జాప్యం చేసి పనులు చేపట్టారు.కానీ నాలుగేళ్ళయినా పనులు పూర్తి చేయలేదు.పనులు చేసిన కాంట్రాక్టర్లు కు బిల్లులు చెల్లించలేదు.ముఖ్యమంత్రి కి , స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి కమిషన్లు ఇస్తే గాని, బిల్లు లు పెట్టారని బుడ్డా విమర్శించారు. చెరువుల ద్వారా వచ్చే నీటిని మద్రాస్ కాల్వ పై నిర్మించిన అక్విడెట్లు నీటిని సరఫరా చేస్తున్నాయి. ఇవి శిథిలావస్థకు చేరుకున్నాయి.మోత్కూరు గ్రామ పొలాలకు అందించే 2 వ బ్లాక్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు కృష్ణారెడ్డి కలాం, ఖలీల్, సూర్యనారాయణ రెడ్డి,నాగశేఖర్, రామా నాయుడు, బాలకృష్ణ, సుధాకర రెడ్డి, ఆది నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16న పెద్ద ఎత్తున ఆందోళన

విశాలాంధ్ర - నంద్యాల : సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 16న ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సహాయ కార్యదర్శి జి సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాధాకృష్ణ, సుబ్బరాయుడు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు తెలిపారు. సాయిబాబా నగర్ లో ఉన్న స్వామిరెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో ఎం హబీబ్ బేగ్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఐ పట్టణ కౌన్సిల్ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో అనేకమంది ఇల్లు లేని పేదలున్నారని, ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో ప్రజలను మభ్య పెట్టడం జరుగుతుందని ఆరోపించారు. నంద్యాలలో కుందూ నది ప్రక్కన జగనన్న ఇంటి స్థలాలు ఇచ్చి ఇంతవరకు మొదలు పెట్టలేదని, ఆ ప్రాంతమంతా వర్షపు నీరుతో మునిగిపోయిందని,అధికార పార్టీ నాయకులు పట్టణ ప్రజలను మభ్యపెట్టడం తప్ప ఇంటి స్థలాలు ఇచ్చే పరిస్థితిలో లేరన్నారు. కనుక ఈ నెల 16న సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు.

మూతపడ్డ పశువైద్యశాల

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో పశువైద్యశాల సోమవారం మండల పశువైద్యాధికారి ఉన్న పశువైద్యశాల ఇలా ఉదయం 11.30గంటలైనా తెరుచుకోలేదు.పదకొండు గంటలైనా తెరుచుకోకపోవడంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్థానిక వైద్యశాలలో వైద్యులు సోమవారం కావడంతో చాగల మర్రిలోని స్పందన వీడియోకాన్ఫిరెన్స్లో పాల్గొన్నారు. మిగిలిన సిబ్బంది ఎవరూ ఆసుపత్రికి రాకపోవడంతో ఆసువత్రి తెరుచుకోలేదు. గ్రామీణ పశు వైద్యంపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల పాడిరైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రాయల పాలన ఆదర్శం

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ : రాయలసీమ పరిపాలనా దక్షకుడు శ్రీకృష్ణదేవరాయల పాలన ఆదర్శనీయమని బలిజ సంఘం అధ్యక్షులు ఆకుల వెంకటసుబ్బయ్య, కోశాధికారి అర్జిగారి నరసింహుడులు కొనియాడారు. సోమవారం శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేక మహోత్సవ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కమతం వీధిలో ఏర్పాటుచేసిన రాయల విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గౌరవాధ్యక్షులు వెంకటస్వామి, కమతం రాముడు, కస్తూరి రాముడు, కమతం తొలిశన్న,ఆకుల శ్రీనివాసులు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

3వార్డు స్థానాలకు 19న ఎన్నికలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీలలో ఖాళీ అయిన వార్డు సభ్యుల ఎన్నికకు ఆగస్ట్ 19 న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ కె వి సుబ్రమణ్యం సోమవారం తెలిపారు. యర్రగుంట్ల 8 వ వార్డుకు, గుంపురమాన్ దీన్నే 12వ వార్డుకు, వనికేంధిన్నే 5 వ వార్డులకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినట్లు ఎంపిడిఓ తెలిపారు. అయితే ఈనెల 8 నుండి 10 తేదీ వరకు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గా పోటీ చేసే వారు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చని తెలిపారు.నామినేషన్ల ఉపసంహరణకు 14వ తేదీ చివరి గడువు అని సూచించారు. ఈనెల 19వ తేదీ ఎన్నికల పోలింగ్,ఓట్ల లెక్కింపు, విజేతల ప్రకటన ఉంటుందన్నారు.

విద్యుత్ షాక్తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - బనగానపల్లి : మండల పరిధిలోని ఇల్లూరు కొత్తపేట గ్రామంలో సోమవారం నాడు విషాద సంఘటన చోటుచేసుకుంది. వైయస్సార్ ప్రభుత్వం ఇచ్చిన జగనన్న కాలనీలో నూతన ఇంటికి క్యూరింగ్ చేస్తుండగా సుబ్బ రామయ్య(32) అనే వ్యక్తి విద్యుత్ షా గురై మరణించడం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు పోస్టువ మార్టం నిమిత్తం మృతదేహాన్ని బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్సై రామిరెడ్డి తెలిపారు. అతనికి వివాహం కాగా ఒక కుమారుడు, కూతురు కలదు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 08, ఆగస్టు 2023

సీపీఎం నాయకులకు సంఘీభావం

విశాలాంధ్ర - కర్నూలు : సీపీఎం నాయకులు చేపట్టన పాదయాత్ర, ప్రదర్శనకు నగరంలోని సీపీఐ నాయకులు బంగారు పేట వద్ద సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రదర్శనగా వస్తున్న సీపీఎం నేతలకు సీపీఐ నాయకులు పూల మాలలు వేసి, పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈసందర్భంగా కమ్యూనిస్టుల ఐక్యత వర్థిల్లాలి అని, ప్రజాపోరాటాలు విజయం సాధించాలని నినాదాలు చేశారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేయాలని, వలసలు నివారించాలని, వెనుకబడిన రాయలసీమకు ప్రత్యే క ప్యాకేజి ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, సీపీఐ నగర కార్యదర్శి పీ.రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులు మహేష్, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, నగర కార్యవర్గ సభ్యులు గిడ్డమ్మ, నల్లన్న, నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు శరత్‌కుమార్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్రం - కర్నూలు : సౌకర్యం కల్పించాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం. నరసరావు, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి జి. చంద్రశేఖర్‌లు డిమాండ్ చేశారు సోమవారం ఏఐటీయూసీ అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఆశ వర్కర్లపై పనిబారం తగ్గించాలని కర్నూలు కలెక్టర్ ఆఫీస్ నందు మెమోరాండం సమర్పించారు. ముఖ్య అతిథిగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం. నరసరావు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ ఆశ వర్కర్స్ పై పని భారం తగ్గించాలని, ఆశ వర్కర్లకు టు జి మొబైల్ ఇచ్చి పని చేయని సెల్‌ఫోన్‌లతో పని చేయాలంటున్నారని ఆరోపించారు. దానిలో 14 రకాల యాప్లతో పనిచేయాలని, సచివాలయాలలో ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండాలని, రిజిస్టర్లో ప్రతిరోజు సంతకాలు చేయాలని మరియు మొబైల్ రీఛార్జిలు వాళ్ళ సొంత ఖర్చులతో వేయించుకుని పని చేయించాలని పనిచేయని యెడల అధికారులు ఒత్తిడి గురిచేసి వారిని తొలగిస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఆశాలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు ఇస్తూ, ఉచిత ప్రమాద బీమా ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న లెప్రసి, టీబి, అలవెన్సులు వాటి బకాయిలు ఇవ్వాలన్నారు. ఆశాలకు రికార్డులను ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. అదనపు పనికి టి ఏ లు చెల్లించాలన్నారు. ఖాళీగా ఉన్న ఆశ పోస్టులను భర్తీ చేయాలన్నారు. క్యాజువల్ లీవ్ లో వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ఉన్న వేతనం 10,000 రూపాయలు ఒకేసారి ఆశాల ఖాతాలో జమ చేయాలన్నారు. రిటైర్మెంట్ వయస్సు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. రాష్ట్రంలో కరోనాతో మరణించిన ఆశ వర్కర్లకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలన్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రంను డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నేతలు విజయలక్ష్మి,పద్మావతి, అరుణమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటీకి విజేత స్కూల్ విద్యార్థి

విశాలాంధ్ర - ఆస్పరి : అస్పరి పట్టణానికి చెందిన ఆర్.పి జితేందర్ సింగ్ ఇడుపులపాయలోని ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. ఈ విద్యార్థి స్థానిక విజేత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో చదివాడు. సోమవారం సర్పంచ్ మూలింటి రాధమ్మ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్.పి జితేందర్ సింగ్‌ను జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, తహశీల్దార్ కుమారస్వామి, డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి, ఎంఈఓ రాజేంద్ర ప్రసాద్, ఈవో ఆర్‌డి నరసింహారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ యమునప్ప, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, కుమారస్వామి లు మాట్లాడుతూ కష్టపడి చదివి ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించి తన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకున్నాడని కొనియాడారు. అనంతరం విద్యార్థి జితేందర్ సింగ్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులను చక్కగా చదువుకునేందుకు ప్రోత్సహించారని, ప్రత్యేక తరగతులు నా విజయానికి తోడ్పాటు నందించాయని, కరస్పాండెంట్ మల్లేష్, ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మిల సహకారం మరవలేనిదన్నారు.

అంతర పంటల సాగుతో రైతులకు అధిక ఆదాయం

విశాలాంధ్ర - సి.బెళగల్ : రైతులు అంతర పంటల సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని బూరాన్‌దొడ్డి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని ఆయన సందర్శించి అనంతరం రైతులతో మాట్లాడుతూ ఈ సంవత్సరంలో వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలను సాగు చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా అంతర పంటలైన పత్తి పంటలో కంది సాగు మరియు కంది పంటలు సజ్జ మరియు వేరుశనగ పంటలో కంది పంటలను కొర్ర పంటలో కందిని అంతరుపంటలుగా సాగు చేసుకుంటే దానివలన అధిక ఆదాయాన్ని పొందవచ్చున్నారు. అలా వేయడం వలన భూమినికూడా సారవంతంగా అవ్వడానికి దోహదపడుతుందన్నారు. మిశ్రమ పంటలుగా కంది పంటలో పెసలు లేదా మినుము పంటను సాగు చేసుకోవచ్చని ఆయన రైతులకు సూచించారు. సోమవారం బూరాందొడ్డి గ్రామంలోరైతు ఉప్పరి ఉపేంద్ర సాగు చేసిన కంది మరియు సజ్జ పంటలను వ్యవసాయ అధికారి పరిశీలించారు. అదేవిధంగా పత్తి పంటలో వచ్చే ఎర్ర తెగులు నివారణకు19.19.19 లేదా28.28.0 అదేవిధంగా సూక్ష్మ పోషకాలు అయిన జింకు, బోరాన్, మ్యాక్స్ ను స్ప్రే చేసుకోవాలని తెలియజేశారు. వ్యవసాయ అధికారి వెంట వ్యవసాయ సిబ్బంది వి ఏ ఏ మారెప్ప, ఎంపీఈఓ వెంకటేశ్వర్లు, రైతులు రమేష్, గొల్ల గోపాల్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మంచి నీటి సమస్య లేకుండా చూస్తాం

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద మండలం గ్రామ ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చూస్తామని వైసీపీ నాయకుడు పంపపతి అన్నారు.సోమవారం ఎల్‌ఐసి కాలువ కొత్త నీటిని ఫిల్టర్ బెడ్ కు పంపించేయడానికి స్విచ్ ఆన్ చేశారు. గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ విద్యుత్ మోటార్లకు పూజలు చేశారు. వైసీపీ నాయకుడు పంపాపతి మాట్లాడుతూ కాలువలో నీరు ఉన్నంతవరకు ఏప్రిల్ వరకు ప్రజలకు మంచినీటి సరఫరా చేస్తామన్నారు. ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలని విజ్ఞప్తి చేశారు. కాలువ నీటిని ఫిల్టర్ బెడ్లోకి పంపించేసి క్లోరినేషన్ నీటిని ప్రజలకు సరఫరా చేస్తామన్నారు .ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ మాట్లాడుతూ హొళగుంద తోపాటు సమ్మత గిరి , గజ్జహళ్లి,హెబ్బటం,ఎస్ ఎస్ ట్యాంకులకు నీటిని మళ్లించడం జరుగుతుందని ప్రజలకు సక్రమంగా మంచినీటిని సరఫరా చేస్తామని పేర్కొన్నారు. వార్డు మెంబర్లు అబ్దుల్ రెహమాన్ ,సుభాన్ ,వాటర్ మన్లు రమేష్ ,గోపాల్ ,ఎల్లప్ప ,వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

బాలుర పరిశీలన గృహంకు ఇల్లు కావాలి

విశాలాంధ్ర - కర్నూలు : బాలుర సంక్షేమ శాఖ విజయవాడ ఆధ్వర్యంలో పనిచేస్తున్న బాలుర పరిశీలన గృహము కర్నూలునకు దాదాపు 3500 స్వేర్ ఫీట్ ఇల్లు బాడుగకు కావాలని ప్రభుత్వ బాలుర పరిశీలన పర్యవేక్షనాధికారి ఎం హుసేన్ బాష ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకు అనువుగా బస్సులు నడపాలి

విశాలాంధ్ర - ఆస్పరి : ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను విద్యార్థులకు అనువుగా నడపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ పుటకలమర్రి గ్రామ సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ లో దాదాపుగా 700 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, వీరందరూ కూడా చుట్టుపక్కల గ్రామాలకు సంబంధించిన విద్యార్థులన్నారు. గతంలో ఆదోని ఆర్టీసీ డిపో నుండి ఏపీ మోడల్ స్కూల్ కు ఉదయం రెండు బస్సులు ఉండేవని, ఒకటి విద్యార్థి బస్సు అయితే, మరొకటి సాధారణ సర్వీసు అన్నారు. ప్రస్తుతం సాధారణ సర్వీసు మాత్రమే రావడం జరుగుతుందని తెలిపారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, పాఠశాలకు రాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం 4 గంటలకు విద్యార్థి బస్సు ప్రస్తుతం రావడంలేదని విద్యార్థి బస్సును కొనసాగించవలసిందిగా సబ్ కలెక్టర్ ను కోరారు.ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీను, రాముడు, విద్యార్థులు పాల్గొన్నారు.

లౌకికవాదాన్ని విచ్ఛిన్నం చేసే మతోన్మాదుల్ని తరిమికొడదాం

విశాలాంధ్ర - ఆస్పరి : భారతదేశంలో లౌకిక వాదాన్ని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మతోన్మాదులని తరిమికొట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఆస్పరి సమీపంలోనే రామతీర్థం క్షేత్రంలో ఆలూరు నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశాన్ని సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వా మ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతీ వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం వచ్చిందన్నారు. లేకుంటే మనందరి భవిష్యత్తూ చీకటిమయమైపోతుందని తెలిపారు. మోడీ-షాల నాయకత్వంలో బిజెపి, ఆర్.ఎస్.ఎస్. కూటమి అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండవలసిన ప్రజల మధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తుందని విమర్శించారు. మణిపూర్ లో జరిగిన హింసాత్మక ఘటనలు ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాచి, నియంతృత్వ పాలన సాగిస్తున్న మతోన్మాద బిజెపిని తరిమికొడదామని దేశాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. తొమ్మిదేళ్ల పరిపాలనలో బిజెపి ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. పేదలకు, సామాన్య ప్రజలకు అండగా ఉండాల్సి పోయి వారి మీద మోయలేనంత భారాలను మోపుతోందన్నారు. కరెంటు బిల్లులు ముట్టుకుంటేనే షాకులు కొడుతున్నాయి. పెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్ ధరలు మన బతుకుల్లో మంటలు రాజేస్తున్నాయని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్రంలోని నరేంద్రమోడీ, రాష్ట్రంలోని జగన్మోహనరెడ్డి ప్రభుత్వాలను గద్దె దింపే లక్ష్యంతో ఆగస్టు 17 నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకూ చేపట్టనున్న బస్సు యాత్రను జయప్రదం చేయాల ని అలాగే సెప్టెంబర్ 2వ తేదీన ఆలూరు పట్టణంలో నిర్వహించే బస్సు యాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూపేష్, కృష్ణమూర్తి, ఆలూరు మండల కార్యదర్శి రామాంజనేయులు ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు శివ, హొళగుంద మండల కార్యదర్శి కాలప్ప చారి, రాజశేఖర్, మారెప్ప, రంగన్న, సిపిఐ

ఓబీసీ చైర్మన్‌గా ఉడుముల రాజశేఖర్

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ గా ఉడుముల రాజకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు కర్నూలు డీసీసీ కార్యాలయంలో జిల్లా ఓబీసీ చైర్మన్ ఖాసీంవలి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షులు సుధాకర్ బాబు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉడుముల రాజశేఖర్ మాట్లాడుతూ తనను గుర్తించి ఎమ్మిగనూరు నియోజకవర్గం ఓబీసీ చైర్మన్ పదవి ఇవ్వడం గర్వకారణం అన్నారు. ఇదే స్ఫూర్తితో పని చేస్తానన్నారు. నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని.. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యమన్నారు. కాగా ఎమ్మిగనూరు పట్టణంలోని తిరుమల నగర్ కు చెందిన ఉడుముల రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ గా ఎన్నిక కావడం పట్ల పట్టణ, గ్రామీణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పలువురు పూలమాలలు, శాలువాలలతో సన్మానించిన తమ అభిమానం చాటుకున్నారు.

సీపీఐ భవిష్యత్తు పోరాటాలకు విరాళాల సేకరణ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో నగరంలో ప్రకాష్ నగర్ లో ఇంటింటికి వెళ్లి విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించ దం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. శరత్‌కుమార్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ప్రతి సంవత్సరం పేద ప్రజల దగ్గరికి వెళ్లి విరాళాల సేకరించడం జరుగుతుందని అన్నారు.గత 90సంవత్సరా లుగా పార్టీ కి పేద ప్రజల అండ ఉండడంతోనే ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీలకు ఇంకా ఆదరణ తగ్గలేదని విరాళాల సేకరించిన నిధిని పేద ప్రజలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకు వస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు ఈ నిధిని ఉపయోగించి,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచుతామని దానికోసం ప్రజలు విరివిగా విరాళాలు ఇవ్వాలని కోరారు. సీపీఐ కార్ల్ మార్క్స్ నగర్ శాఖ నాయకులు నాగరాజు,గణేష్,శ్రీనివాస్,శివ, చంటి పాల్గొన్నారు.

తాగునీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ప్రజలకు తాగునీటిని అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్ ఆరోపించారు. సోమవారం మండల పరిధిలోని నౌలేకల్ గ్రామ శివారులో ఉన్న ఎస్ఎస్ ట్యాంకును సీపీఐ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నౌలేకల్ ఎస్ ఎస్ ట్యాంకు నుంచి చాలా గ్రామాలకు తాగునీరు అందుతుందన్నారు. ఎస్ ఎస్ ట్యాంకు నుంచి నీటిని ఫిల్టర్ చేసి గ్రామాలకు వదలాలని, కానీ ఫిల్టర్ చేయకుండానే నీటిని వదులుతున్నారని తెలిపారు. ఈ నీటిని ప్రజలు తాగితే అనారోగ్య పరిస్థితి ఏర్పడుతుందని తెలిసి కూడా ప్రజల ప్రాణలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఇది తెలిసి ఎంపీడీఓ ఏమి చేస్తున్నారని వారు ప్రశ్నించారు. నేను అది చేస్తా, ఇది చేస్తానని చెప్పడమే తప్ప ఏమి చేయడం లేదన్నారు. కాంట్రాక్టర్ జాము మూకన్న తాగునీటి పట్ల అశ్రద్ధ వహిస్తూ మంచినీరు ప్రజలకు అందుతున్నాయా లేదా అనేది గ్రహించకుండా తాగునీటిపైనా రాజకీయం చేస్తున్నాడన్నారు. తన జీతాలు మాత్రం అధికారులతో కొట్లాడి మరీ తీసుకుంటున్నాడని, తాగునీటి పై మాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. ఇది ఎంతటి దౌర్భాగ్య పరిస్థితి అన్నారు. తాగునీటిని విడుదల చేసే కార్మికులకు ప్రభుత్వం జీతాలు ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటుందన్నారు. తక్షణమే వారికి జీతాలు చెల్లించాలని లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, కుమ్మరి చంద్ర, తిక్కన్న, రెక్కల గిడ్డయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

9న దేశవ్యాప్త మహాధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై క్విట్ ఇండియా పోరాట స్ఫూర్తితో ఆగస్టు 9వ తారీఖున జరిగే విజయవాడలో మహా పడావోను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ఎత్తున మానవ హారం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నగర అధ్యక్షులు వెంకటేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా.. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు మనోహర్ మాణిక్యం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్. మునెప్ప మాట్లాడుతూ ఆగస్టు 9న విజయవాడలో జరిగే కార్మిక శ్రామిక మహా పడావోలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపు నిచ్చారు. బీజేపీ ప్రభుత్వం దేశాన్ని మొత్తం బడా కార్పొరేట్లకు అంబానీ,ఆదానికి అప్పజెప్పితో దేశంలో మతాల మధ్యన, కులాల మధ్యన ,చిచ్చు పెడుతుందన్నారు.ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింల పైన, క్రిస్టియన్ల పైన ,గిరిజనుల పైన రోజురోజుకు దాడులు జరుగుతున్న చూస్తూ ఉన్నదన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఈ దేశాన్ని రక్షించాలి - సేవ్ పబ్లిక్ సెక్టార్ కాపాడాలని విజయవాడలో మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకే జిల్లా వ్యాప్తంగా వేలాది మంది కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్, డిప్యూటీ సెక్రెటరీ రామాంజనేయులు, హొటల్ వర్కర్స్ యూనియన్ పురుషోత్తం, రంగనాయకులు, ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు రాము, కృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, జయరామిరెడ్డి, ఈబీసీఎల్ కార్మిక నేత బతకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి సి రహిమాన్,నల్లన్న, ఇరిమియా, రేణుక, కృష్ణ, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేష్, హనుమన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన విజయవాడలో జరుగు మహాధర్నా విజయవంతం చేయాలని ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బి మాధవ్ స్వామి అన్నారు .సోమవారం ఏఐటీయూసీ కార్యాలయంలో ఆటో వర్కర్స్ యూనియన్,భవన నిర్మాణ కార్మికుల సంఘం, చిన్న వ్యాపారస్తుల సంఘం సమావేశాన్ని నిర్వహించారు.మాధవ్ స్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ మహాధర్నాకు అత్యధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు .ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు నాగమద్దయ్య,కె. యేసయ్య,ప్రసాద్ ,చిన్న మాధవులు, మౌలాలి,చంద్రశేఖర్, ఐయ్యస్వామి,తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు : ఈనెల 9న విజయవాడలో జరిగే శ్రామిక గర్జన జయప్రదం చేయాలని ఏఐటియుసి తాలూకా కార్యదర్శి బి.రాముడు కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో పాత్రకేయుల సమావేశం నిర్వహించారు. ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు గడ్డం నాగరాజు ఏఐటియుసి ఉపాధ్యక్షులు ఆటో మధు పాల్గొన్నారు.

ఆర్డిఎస్ కుడికాలువ నిర్మాణాన్ని పూర్తి చేయాలి

విశాలాంధ్ర - నందవరం : దశాబ్దాకారంగా పెండింగ్‌లో ఉన్న రాజోలి బండ డైవర్షన్స్ స్కీమ్(ఆర్డీఎస్) కుడి కాలువ నిర్మాణాన్ని పూర్తిచేసి 40, 000 ఎకరాలకు సాగునీరు అందించి మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాలలో వలసలు నివారించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, మండల కార్యదర్శి గిడ్డయ్య, సహాయ కార్యదర్శి విజేంద్ర అన్నారు. సోమవారం నందవరం లో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మంత్రాలయం ఎమ్మిగనూరు నియోజకవర్గాలు అత్యంత వెనుకబడిన ప్రాంతాలనీ, ఆ ప్రాంతాలలో నిత్యం కరువు, వలసలు తాండవం చేస్తున్నాయని, కరువు కాటకాలకు నిలయంగా ఉన్న మంత్రాలయం నియోజవర్గంలో 4టీఎంసీల ఉపయోగం గల ఆర్డీఎస్ కుడికాలు నిర్మాణం పూర్తిచేస్తే మంత్రాలయం, ఎమ్మిగనూర్,కోడుమూరు నియోజకవర్గాలకు వరకు 40 వేల ఎకరాలకు సాగునీరు వందలాది గ్రామాలకు తాగునీరు అందించే కల్పవల్లి ఆర్డీఎస్ అని వారు తెలిపారు. గత తెలుగు దేశ ప్రభుత్వంలో ఆర్డీఎస్ కుడికలో నిర్మాణానికి రూ.1985.42 కోట్ల రూపాయలతో అంచన వ్యయంతో నాగార్జున కన్స్ట్రక్షన్స్ అప్పగించడం జరిగిందని,వారు సుమారు 13కోట్ల విలువైన పనులు చేయడం జరిగిందని,ఆ పనులకు వైసీపీ ప్రభుత్వం పైసా కూడా చెల్లించలేదని దీంతో వారు పనులు నిలుపుదల చేసి అర్థాంతరంగా వెళ్లిపోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మెరుగైన నష్టపరియాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని, భూసేకరణ ప్రాజెక్టు నిర్మాణం కొరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ఒక్క పైసా కూడా నిధులు విడుదల చేయకపోవడం దారుణమని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్ నిత్యానంద రాజు కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు శాంతన్న,మునిస్వామి, బీమన్నా, తిమయ్య,రామలింగడు,బడేసాబ్, కృష్ణ,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - హొళగుంద : సీపీఐ మండల కార్యదర్శిగా పెద్దహట మారెప్పను సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆస్పరిలోని రామతీర్థంలో సోమవారం జరిగిన సిపిఐ పార్టీ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అధ్యక్షతనలో సీపీఐ మండల కార్యదర్శి బి.కాలప్పాచారి అధ్యక్షతనలో నూతన సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా పెద్దహట మారెప్పను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ మండల కార్యదర్శి పెద్దహేటమారెప్ప మాట్లాడుతూ సిపిఐ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ నిరంతరంగా పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి పోరాడుతానని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలకు నాయకులకు సీపీఐ ఎల్లప్పుడు అండంగా ఉంటుందని అన్నారు.సీపీఐ మండల సహకార దర్శిగా రంగన్న ఎన్నికయ్యారు నూతనంగా ఎన్నికైన సీపీఐ మండల కార్యదర్శి పెద్దా ఆట మారెప్ప కృషి పై పార్టీ మండల సహకార దర్శి రంగన్నకు మండల సీపీఐ కార్యకర్తలు నాయకులు అనుబంధ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

రెండు బైకులు ఢీ వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల కేంద్రమైన 44వ జాతీయ రహదారి బైపాస్ రహదారి పై రెండు బైకులు ఢీకొనడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది 108 అంబులెన్స్ డ్రైవర్ ఉస్మాన్ భాష తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కల్లూరు మండలం కొంగనపాడు గ్రామానికి చెందిన రామాంజనేయులు గోవర్ధనగిరి గ్రామానికి వెళ్లి తమ పనులు ముగించుకొని తిరిగి ప్రయాణం చేపట్టారు. వెల్దుర్తి సమీపాన బైపాస్ రోడ్ లో 2 బైకులు ఢీకొనడంతో రామాంజనేయులు కు తీవ్ర గాయాలయాన్ని వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లామని అన్నారు ఈ కేసును ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహిం చేందుకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు గైకొనాలని జిల్లా కలెక్టర్‌జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక “జగనన్నకుచెబుదాం-స్పందన” కార్యక్రమం అనంతరం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ డాక్టర్ జి.సృజన, అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన 77వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల నిర్వహణకు చేయవలసిన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 15న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో.. జెండా వందన కార్యక్ర మానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని అధికారులను ఆదేశించారు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. వివిధ రకాల శకటాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా అందంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా ఛాయ చిత్ర ప్రదర్శను కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులు ఆదేశించారు. స్వాతంత్రదినోత్సవ వేడుకల్లో ప్రభుత్వా నికి ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ఇచ్చే ప్రశంస పత్రాలను ఆయా శాఖల అధికారులు ఉత్తమ సేవలందించిన సిబ్బందిని మాత్రమే సిఫారసు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రశంసా పత్రాలకు సంబంధించి సిబ్బంది యొక్క పేర్లను ఈనెల 12వ తేదిలోపు, ఛాయ చిత్ర ప్రదర్శన, శకటాలు వివరాలను సోమవారం సాయంత్రంలోపు జిల్లా రెవిన్యూ అధికారికి అందజేయాలన్నారు.

గద్దర్‌కి ఘన నివాళి

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : ప్రతి పేద వాడిని దృష్టిలో ఉంచుకుని తన పాటలతో చైతన్య పరుస్తూ ఉద్యమాలకు చైతన్య పరిచిన ప్రజానాయకుడు ఉద్యమ రథసారథి గద్దర్ మృతి యావత్ ప్రజానీకానికే తీరనిలోటని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి నాయుడు అన్నారు. సోమవారం భీమా సమావేశహాల్లో బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దస్తగిరి నాయుడు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాటలతో అలరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ఉద్యమాలకు ప్రజలను చైతన్య పరిచిన వీరుడని కొని ఎడారు. ఎన్నో ఒడిదలు తట్టుకొని ఎవరికి తలవంచకుండా ప్రజా ఉద్యమాలు చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. గద్దర్ కీర్తి ప్రతిష్టలు దేశానికే గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో వీరేష్, శేషన్న,రాముడు, మల్లేశ్వరప్ప,చిన్న,వీరప్ప తదితరులున్నారు.